## ఆనందానికి వన్నె తెచ్చిన అల్ఫోర్స్ సంస్కృతి




2


www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 17 మార్చి 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08


## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు..

# ప్రతిఒక్కరూ సహకరించాలి

### జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 16 నినాదం న్యూస్ : భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26 న నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు పరిశీలన చేసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయనున్నట్లు తెలిపోయారు. ఈవిఎం కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని, ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంగం నియమ, నిబంధనలు ప్రకారం చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రచారంలో మతం, కులం, ప్రాంతాలపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడం ఎన్నికల సంగ నియమావళి ప్రకారం నేరమని,


మిగతా2లో


## ఇళ్లమధ్య నుంచి 11కేవీ లైన్ వేసేందుకు మరోసారి యత్నం

### అడ్డుకున్న కుందయ్యపల్లి గ్రామస్తులు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 16 నినాదం న్యూస్ :** గణపురం మండలంలోని చెల్పూరు గ్రామ పంచాయతీ పరిధి కుందయ్య పల్లిలో జనావాసాల మధ్య నుంచి ప్రమాదకరమైన విద్యుత్ 11 కేవీ లైన్ వేసేందుకు అధికారులు మరోసారి యత్నించగా గ్రామస్తులు శనివారం అడ్డుకున్నారు. తాము గతంలో గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ కు, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశామన్నారు. అయినప్పటికీ రియల్ ఎస్టేట్ వెంచర్ చేసిన వ్యవసాయ భూమిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న 11కేవీ లైన్ ను తొలగించి తమ కాలనీలో జనావాసాల మధ్య నుంచి వేయాలని వెంచర్ యజమాని, విద్యుత్ శాఖ అధికారు లు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి ఆ ప్రయత్నాలను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి కోసం అతడి భూమిలో నుంచి 11కేవీ విద్యుత్ లైన్ ను తొలగించి తమ ఇళ్ల మధ్యలోకి మార్చడం సరికాదన్నారు. అందుకే గుంతలు తవ్వేందుకు వచ్చిన ట్రాక్టర్ ను అడ్డుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టోరల్ అధికారులు



సెక్టర్‌కు వల్నరబిలిటీ మ్యాపింగ్‌ను రూపొందించాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్


వివరాలు 2లో


## కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన

**కోదాడ,మార్చి 16 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని, సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగా ఈ డీ సోదాలపేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ తీరా లోకసభ ఎన్నికలకు ముందు అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షలకోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని దుయ్యబట్టారు.ఇటువంటి చర్యలకు బెదిరేదిలేదనీ, ఎమ్మెల్సీ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేసారు.ఈ వ్యవహారంపై చట్టసభల్లో న్యాయస్థానాల్లో పోరాడుతామన్నార. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బెజవాడ శ్రవణ్, తాళ్లూరి శ్రీనివాస్,మామిడి రామారావు, అల్వాల వెంకట్,శెట్టి సురేష్ నాయుడు, కొమరగిరి గోపాలకృష్ణ, ములుగురి నాగరాజు, పిట్టల భాగ్యమా, గంధం పాండు, కార్ల సుందర్ బాబు, అక్కినపల్లి జానకి రామాచారి, మాజీ సర్పంచ్ కోటేష్, సంగిచెట్టు గోపాల్, దిలీప్, వీరబాబు, బాబురావు, బిక్షం, అంబేద్కర్, మోజస్, వెంకటప్పయ్య, శ్రీనివాస నాయక్, అన్నపాక కోటేష్, కార్యకర్తలు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతిఒక్కరూ సహకరించాలి

**(మొదటిపేజీ తరువాయి..)**

చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు సత్వర అనుమతులు జారీ చేస్తామన్నారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారి క్రమపద్ధతి ప్రకారం అనుమతి ఉంటుందని చెప్పారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు, ప్రచారం చేయడానికి అనుమతి లేదని తెలిపారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థనా స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్స్ బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు కానీ, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చిని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజిల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయికి చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్రాంతాల్లో 48 గంటల వ్యవధిలోను, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలోను తొలగించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించాలని డిపిఆర్వో ను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పి కిరణ్ ఖరే, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్పి సీఈవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆనందానికి వన్నె తెచ్చిన అల్ఫోర్స్ సంస్కృతి

**కరీంనగర్, మార్చి 16(నినాదం న్యూస్):** సంస్కృతి సాంప్రదాయాలకు భారతదేశం ఆదర్శమని మరియు విద్యార్థులు సమాజంలో ప్రతి ఒక్కరు సాంప్రదాయాలను విధిగా పాటింపచేసి ఆదర్శవంతంగా ఉండాలని విశ్రాంత




ప్రధానోపాధ్యాయులు ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల కరీంనగర్ మధుసుధన్ రెడ్డి,తో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తో కలసి స్థానిక కరీంనగర్ వావిలాలపల్లిలో సంస్కృతి పేరుతో నిర్వహించిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయబద్ధంగా వేదమంత్రోత్సారణల మధ్య జ్యోతిప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని అంశాలలో పట్టు సాధించి ఉండాలని సమాజంలో అగ్రగామిగా కొనసాగటానికై సముచితంగా వ్యవహరించి ముందుకు కొనసాగాలని సూచిస్తూ ప్రతి విద్యార్థి బాల్యదశనుండే మేధాశక్తిని పెంపొందించుకొని విషయాలలో నిమగ్నమై ఇతరులతో పోటీపడి వారిలో ఉన్నటువంటి పోటీతత్వంతో పోల్చుకొని ఆదర్శవంతంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. పురాతన కాలంలో గురుకులాల ద్వారా విద్యార్థులకు పలు అంశాలపట్ల అవగాహన కల్పించడమే కాకుండా నైతిక విలువలను క్రమశిక్షణను నేర్పించి వారిని సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. పాఠశాలలో విషయాలతో పాటు సమాజంలో వ్యవహరించే తీరును కూడా ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని తెలుపుతూ ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గాలను తూచ. తప్పకుండా పాటించి లక్ష్యాల వైపు అడుగులు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టోరల్ అధికారులు

**నల్గొండ బ్యూరో, మార్చి 16(నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టోరల్ అధికారులు తక్షణమే వారికి కేటాయించిన సెక్టర్ కు సంబంధించిన వల్నరబిలిటీ మ్యాపింగ్ ను రూపొందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో సెక్టోరల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సెక్టోటల అధికారులు వారి సెక్టార్ కు కేటాయించిన పోలీసు అధికారులతో కలిసి సంయుక్తంగా వారి సెక్టార్ ను సందర్శించి మంగళవారం లోపు వల్నరబిలిటీ మ్యాపింగ్ పంపించాలని




అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా , స్వేచ్ఛ వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారులు కృషి చేయాలని అన్నారు. ఇందుకు వారు సమర్పించే వల్నరబులిటీ మ్యాపింగ్ అత్యంత ముఖ్యమని అన్నారు .అదనపు ఎస్పీ రాములు నాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,ఆర్డీవోలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## భర్తతో విడిపోయి రెండేళ్లు.!?

- కోర్టును ఆశ్రయించిన బాధిత భర్త
- విడాకుల మంజూరుకు కోర్టు నుంచి జారీ అయిన నోటీసు
- అత్తమామలను ఇంట్లో నుంచి నెట్టేసి ఇటీవల ఇంట్లో తిష్ట
- 20 రోజులుగా ఆలయాల్లో తలదాచుకుంటున్న వృద్ధ దంపతులు
- ఆదుకోవాలని విలేకరుల ఎదుట కన్నీటి పర్యంతం
- భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘటన



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 16 నినాదం న్యూస్ :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భర్త విడిపోయి రెండేళ్ల తరువాత వచ్చిన ఓ వివాహిత అటు భర్తను..ఇటు అత్తమామలను ఇబ్బందులు పెట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఇంట్లో నుంచి అత్త-మామలను బలవంతంగా బయటకు పంపించి తాను ఇంట్లో తిష్ట వేసింది. దీంతో గత్యంతరం లేక ఆ వృద్ధ దంపతులు ఆలయాల్లో ఉంటూ కాలం వెల్లదీస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూర్నగర్లోని బీసీ కాలనీకి చెందిన పెండ్యాల రాజన్న-శ్రీదేవి దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు అయిన పెండ్యాల నరేష్.. పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్నాడు. ఇతనికి 2020లో లక్ష్మీప్రసన్నతో వివాహం కాగా.. ఒక కుమారుడు ఉన్నారు. ఈ క్రమంలో కుటుంబంలో వచ్చిన కలహాలతో రెండేళ్లుగా ఇరువురు వేరువేరుగా ఉంటున్నారు. జిల్లా కోర్టులో విడాకుల పిటిషన్ వేయగా.. రెండు సంవత్సరాల నుండి ప్రతీ సెషన్స్ కోర్టు హాజరవుతున్నారు. విడాకుల మంజూరుకు సైతం కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ క్రమంలో గత 20 రోజుల కిందట లక్ష్మీప్రసన్న వారిఅత్తమామలు ఉండే బీసీకాలనీకి వచ్చి నానా హంగామ చేసింది. ఇంట్లో ఉన్న వారి అత్తమామలు వృద్ధ దంపతులన బలవంతంగా బయటకు నెట్టేసి వారు లోనికి రాకుండా తాళాలు బిగించుకుంది.అప్పటి నుంచి ఆ వృద్ధ దంపతులు ఎటు వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఆలయాల్లో తలదాచుకుంటున్నారు. అధికారులు తమకు న్యాయం చేయాలని, వేడుకుంటూ శనివారం విలేకరుల ఎదుటకన్నీటి పర్యంతమయ్యారు. తాము ఇద్దరే వృద్ధులు కూలీనాలీ చేసుకుంటూ ఇంట్లో ఉంటుండగా తమ కోడలు లక్ష్మీ ప్రసన్న ఇంట్లోకి చొరబడి వారిని ఇంట్లోకి రానివ్వకపోవడంతో తమకు చావే శరణ్యమంటూ విలపిస్తున్నారు. సంబందిత ఉన్నతాధికారులు చొరవ చూపి తనకు న్యాయం చేయాలంటూ ఆ వృద్ధ దంపతులు పెండ్యాల రాజన్న-శ్రీదేవిలు వేడుకొనుచున్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు పార్టీ నాయకుల నిరసనలు

**మహేశ్వరం, మార్చి 16 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అక్రమ అరెస్టుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖూనీ చేస్తున్నాయని జెడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్, దశరథ్ నాయక్ లు అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు కు నిరసనగా ఈరోజు కడ్తాల్ మండల కేంద్రములోని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి ధర్నా, రాస్తా రోకోలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు తోడు దొంగల్లాగా వ్యవహరించి



కల్వకుంట్ల కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. అధికారం తమ చేతిలోకి రాగానే నిజాయితీగా ఉన్న బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన తాము భయపడే ప్రసక్తే లేదని సూచించారు. తమపై అనవసరంగా బురదజల్లే ప్రయత్నాన్ని మానుకోవాలని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిన్న శుక్రవారం అని తెలిసి కూడా ఆమెను విచారణ పేరుతో ఇంటిలో సోదలు నిర్వహించి కావాలని సాయంత్రం అరెస్టు చేసిన ఈడీ సుప్రీంకోర్టు ఆదేశాలను పక్కనపెట్టి ఇలాంటి చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. ఈ అరెస్టును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సూచించారు. ఇలాంటి అరెస్టులు తమ పార్టీ నాయకులకు కొత్తవి కాదని ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్టులు జరిగిన భయపడలేదని సూచించారు. అక్రమ అరెస్టులు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ వైస్ ఎంపీపీ ఆనంద్ ఎంపిటిసి లచ్చిరాం గోపాల్ ప్రియా రమేష్ మంజుల చంద్రమౌళి మాజీ జెడ్పిటిసి నరసింహ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహా రెడ్డి తులసి రామ్ నాయక్ యాదయ్య సులోచన సాయిలు మాజీ ఎంపీపీ సువాలి పంతు ఉప సర్పంచ్లు రామకృష్ణ శారద పాండు రమణ నాయకులు నరసింహా జంగయ్య చంద్రయ్య పాండు అంజి కృష్ణ శ్రీను శ్రీకాంత్ రమేష్ మహేష్ జగన్ గణేష్ రాజు గోపాల్ జైపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న కార్పోరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం న్యూస్)** గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పలు ప్రాంతాలలో పార్టీ నేతలు అభిమానులు నిర్వహించిన పలు శుభకార్యాలలో పాల్గొని ఆశీస్సులు అందజేశారు. అందులో భాగంగా డివిజన్ పరిధిలోని రావి నారాయణ రెడ్డి నగర్ లో టెంపుల్ శ్రీను నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబు, సింగారం మల్లేష్, నారాయణ, హనుమంతు తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**వివాహ వేడుకల్లో..**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ సత్య గౌరీ కన్వెన్షన్ లో సాయి ప్రియ, సాయికుమార్ ల వివాహ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**నూతన గృహప్రవేశంలో..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ వీనస్ రాక్ పర్క శ్రీనివాస్ యాదవ్ బావ మధుసూదన్ నూతన గృహప్రవేశ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై శు భాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, మురళీకృష్ణ, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కొమరబండలో కేంద్ర పోలీస్ బలగాల కవాత్...



**కోదాడ,మార్చి 16 (నినాదం న్యూస్):** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించేందుకు కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామంలో శనివారం కోదాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర పోలీస్ బలగాలు కవాత్ నిర్వహించారు. ఎన్ని కల విధులపై వచ్చిన కేంద్ర బలగాలు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి ఎస్ఐ అనిల్ రెడ్డి సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ బంద్ పిలుపు అర్థరహితం

● తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్



**జమ్మికుంట, మార్చి16( నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్ లో శుక్రవారం ఈడీ అధికారులు చేసిన అరెస్టును నిరసిస్తూ టిఆర్ఎస్ నాయకులు శనివారం తెలంగాణ బంధు పిలుపునివ్వడన్ని తెలంగాణ ఉద్యమకారునిగా తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నం ప్రవీణ్ అన్నారు..ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ అత్యంత నీచమైన సారా కేసులో ఢిల్లీ ప్రభుత్వ పెద్దలకు వందలాది కోట్ల ముడుపులిచ్చి వేలాది కోట్లు వెనుకేసుకున్న కల్వకుంట్ల కవిత అరెస్టుకి తెలంగాణ సమాజానికి తెలంగాణ ప్రజలకు ఏం సంబంధం ఉందో చెప్పాల్సిన బాధ్యత తెలంగాణ బందుకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద ఉందని అన్నారు. కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ దందా తో పాటు పది సంవత్సరాలు అధికారం అడ్డుపెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో స్కీముల పేరుతో అనేక స్కాములు చేసి అక్రమాలు దౌర్జన్యాలతో లక్షలాది కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధి నడ్డి విరిచి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం కేసీఆర్ కుటుంబ స్థితి విలాసవంతంగా మారింది...రాష్ట్ర ఏర్పాటుకు ముందు కిరాయి ఇండ్లలో ఉండి 10 సంవత్సరాల అధికార కాలంలో మిద్దెలు మేడలు అంతస్తులు బంజారాహిల్స్ లో అర్ధ ఎకరంలో ఇల్లు ఇంతటి విలాసవంతమైన జీవితం మీకు ఎలా వచ్చిందో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకొని తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మీద ఉందని ప్రశ్నించారు.. మీకంటే రెట్టింపు స్థాయిలో తెలంగాణ ఉద్యమ సమయంలో నిస్వార్థంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సహజంగా ఉద్యమం చేసి తెలంగాణ ఉద్యమాన్ని భుజాల మీద మోసిన ఉద్యమకారుల, అమరవీరుల కుటుంబాల పరిస్థితి, ఎందుకు అత్యంత దయనీయమైన పరిస్థితిలో ఉందో, మీ పరిస్థితి ఎందుకు విలాసవంతమైన స్థితిలో ఉందో తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని అన్నారు..కవిత అరెస్ట్ అంటే ఇవాళ కేవలం బీజేపీ పార్టీ సంవత్సర కాలంగా కవిత నిందితురాలిగా సారా దందా చేసినట్టుగా ఆధారాలు ఉన్న, ఆమె ఈ లిక్కర్ దందాకు సంబంధించి పది రకాల ఫోన్లు మార్చిందని పది రకాల సిమ్ములు మార్చిందని ఆరోపణలు చేసి ఆధారాలు సేకరించిన బిజెపి పార్టీ ఆమెను అరెస్టు చేయడానికి సంవత్సర కాలం పాటు ఎందుకు కాలయాపన చేసిందో బిజెపి పార్టీ చెప్పాలని ప్రశ్నించారు...ఈ ఎన్నికల ముందు సెంటిమెంట్ ని పెంచే ప్రయత్నం బీజేపీ పార్టీ చేస్తుందని అన్నం ప్రవీణ్ విమర్శించారు.

# నూర్ భాష దూదేకుల కార్పొరేషన్ తక్షణమే ఏర్పాటు చేయాలి

● ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్



**జమ్మికుంట,మార్చి16 (నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలోఏర్పాటు చేసినటువంటి 16 కార్పొరేషన్లతో పాటు నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్ శనివారం జమ్మికుంట లో జరిగిన విలేకరుల సమావేశం లో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అంకూస్ మాట్లాడుతూ గతంలో ఇచ్చినటువంటి దూదేకుల ఫెడరేషన్ జీవో ఎంఎస్ నెంబర్ 125 ద్వారా ఫెడరేషన్ను ఇంప్లిమెంట్ చేయలేదు ముస్లిం జనాభాలో అంతర్భాగమైన దూదేకుల జనాభా దాదాపు 70 శాతం ఉంటుందని అన్నారు..దూదేకుల కులం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబాటుతోని వివిధ చేతి వృత్తి పనులు చేసుకుంటూ జీవన ఉపాధి తో గడుపుతున్నామని అన్నారు..దూదేకుల కులం మనుగడ పొందాలంటే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తగిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించినట్లయితే దూదేకుల కులం లో ఉన్నటువంటి నిరుపేదలు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం పొంది వారి జీవితాలు బాగుపడుట కొరకు ఎంతో చేయూతనిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేడుకున్నారు.



## మల్లికార్జున స్వామి కల్యాణ వేడుకలకు కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం న్యూస్):** కొంపల్లి మున్సిపాలిటీ లోని దూలపల్లి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, ఈనెల 18న జరగనున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి బిజెపి నాయకులు రమేష్, అశోక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన వెంకట్రాయ నగర్ కాలనీ అసోసియేషన్



**కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి నీ 14వ డివిజన్ వెంకట్రాయ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు కార్యవర్గ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమానికి సంక్షేమ సంఘ సభ్యులందరూ సమన్వయంతో ఉండి నిరంతరం కృషి చేయాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామకృష్ణ,స్వరూప రావు,కార్యదర్శి రాజేష్,కోశాధికారి చందు కుమార్,జాయింట్ సెక్రటరీలు లక్ష్మణ్ రావు,అజయ్ ఝా,కన్వీనర్లు మహమ్మద్ ఫరూక్,రమాకాంత్,ఇతర ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ డి 86 కాలువను సందర్శించిన జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు....

**సుల్తానాబాద్, మార్చి 16 (నినాదం న్యూస్):** ఎస్సారెస్పీ డి 86 కాల్వను సుల్తానాబాద్ జెడ్పి టిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు సందర్శిం చారు. ఈ మేరకు రైతులకు ఎస్సారెస్పీ డి 86 కాలువ చివరి భూములకు సాగునీరు అందించ డమే లక్ష్యంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట వి జయ రమణ రావు ఆదేశాల మేరకు డి 86 కా లువను సుల్తానాబాద్ జెడ్పిటిసి స్వరూప ప్రకాష్ రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిలుక సతీష్ తో కలిసి డీ 86 కాల్వను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీడిఈ మధుమతి, కాం గ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

● బోదాసు వెంకటేష్



**చౌటుప్పల్ మార్చి 16(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బోదాసు వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో వడ్డెర సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. 2023 ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో విఫలమయిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో వడ్డెర కుల వృత్తిదారులకు ఎలాంటి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడమే కాక, కుల వృత్తిదారులకి సంబంధించిన నిధులు కూడా కేటాయించకపోవడంతో ప్రభుత్వంపై విసుగు చెంది ఓడించారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి వడ్డెర కుల వృత్తిదారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి వడ్డెర కుల వృత్తిదారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ముద్దంగుల రవి, ఆలకుంట్ల రాములు,బోదాసు నరసింహ,గండికోట రామరాజు, కుంచపు శీను,శివరాత్రి పవన్,బోదాసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కురుమ కార్పొరేషన్లు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

● రాష్ట్ర యాదవ సంఘం నాయకులు చెన్నవేన రమేష్



**జమ్మికుంట మార్చి 16(నినాదం న్యూస్):** యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవ సంఘం రాష్ట్ర నాయకులు చెన్నవేన రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ, కురుమ కార్పొరేషన్ ఏర్పాటుతో యాదవ కురుమల సమస్యలు పరిష్కారం అవుతాయని ఇందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు రుణపడి ఉంటామని అన్నారు. గత పాలకులు యాదవ కురుమలను పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం యాదవ కురుమ సంక్షేమ%శ్% అభివృద్ధి కోసం పాటుపడుతున్నదని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలకులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## బదిలీపై వెళుతున్న మేనేజర్‌కు ఘన సన్మానం

**కోదాడ,మార్చి 16 (నినాదం న్యూస్):** కోదాడ డిపో మేనేజర్ గా విధులు నిర్వర్తించి ప్రస్తుతం బదిలీపై సూర్యాపేటకు వెళుతున్న మేనేజర్ సైదులను శనివారం తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపో అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సూర్యాపేట నుండి బదిలీపై కోదాడ డిపో మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన నాగశ్రీ కి పుష్పగుచ్ఛం అందజేసి తోటి ఉద్యోగులు స్వాగతం పలికారు.



# నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం



**మహేశ్వరం, మార్చి 16 ( నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మాజీ మంత్రి వర్యులు,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం అన్నారు.ముందు సాక్షిగా పిలిచి,అనంతరం ఇటీవలే నిందితురాలుగా చేర్చి,ఎన్నికల నోటిఫికేషన్ కు ఒక రోజు ముందు అరెస్ట్ చేయటం రాజకీయ కుట్ర అన్నారు.ఇదే కేసు విషయంలో సుప్రీంకోర్టులో ఈ నెల 19 న వాయిదా ఉండగా హడావుడి అరెస్ట్ ఎందుకు చేశారన్నారు.అరెస్ట్ చేయవద్దని కోర్టు చెప్పిన నిబంధనలు పాటించలేదన్నారు.వేల కోట్లు దోచుకొని దేశం విడిచి పారిపోయిన వారిని వదిలిపెట్టి, కేసుతో ఎలాంటి సంబంధం లేకున్నా ఒక ఆడబిడ్డను మోడీ ప్రభుత్వం అరెస్ట్ చేసిందన్నారు.కేసీఆర్ గారిని నేరుగా ఎదుర్కొనలేక మోడీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తుందన్నారు,అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు.న్యాయ వ్యవస్థ మీద మాకు ప్రగాఢ నమ్మకం ఉందన్నారు.ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని కేవలం రాజకీయ కోణంలో కేసు నమోదు చేశారన్నారు. నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్ లో 15 లక్షలు ఇస్తానని,ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మొత్తం 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా కొత్తవి ఇవ్వక పోగ,ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటు పరం చేస్తూ ఉన్న ఉద్యోగాలు తీసేశారన్నారు.నల్లా చట్టాలు వ్యతిరేకించినందుకు, మోటర్లకు మీటర్లు గొంతులో ప్రాణము ఉన్నంత వరకు పెట్టబోనని కేసీఆర్ చెప్పినందుకు కక్ష పెంచుకొని,నాడు కేంద్రం రాష్ట్రానికి ఒక రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని కవితగారిపై కేవలం ఫోన్ల సంభాషణ చూపెడుతూ అక్రమంగా కేసు పెట్టి అరెస్ట్ చేశారన్నారు.కవిత గారి వెంట బీఆర్ఎస్ కుటుంభం,తెలంగాణ ప్రజలున్నారన్నారు. అందరూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుని సత్తా చాటాలన్నారు. ఈ ధర్నాలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ అధ్యక్షులు, కార్యవర్గాలు, నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, నేతలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మోడీ,కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## వానకాలానికి సంబంధించిన కష్టం బిల్లింగ్ రైస్ వేగవంతం చేసి లక్ష్యాన్ని సాధిస్తాం

● అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్



**నల్గొండ బ్యూరో, మార్చి 16 (నినాదం న్యూస్ ):** 2023-24 వానాకాలానికి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) వేగవంతం చేసి లక్ష్యాన్ని సాధిస్తామని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహాన్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2023-24 వానాకాలం సి ఎం ఆర్ మిగిలిపోయిన 2 లక్షల759 మె. టన్నుల ను వేగవంతం చేసి ఎఫ్ సి ఐ పంపించాలని కమిషనర్ ఆదేశించారు.ఇందుకుగాను ప్రతిరోజు 3000 మె. టన్నులు లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు.2022-23 యాసంగి సి ఎం ఆర్ మిల్లర్ల నుండి సక్సెస్ ఫుల్ బిడ్డర్లకు ధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. 2023-24 యాసంగి ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తో పాటు,పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డి ఎం నాగేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటుపై అవగాహన సదస్సు




**కోదాడ,మార్చి 16 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని ఎస్ వి డిగ్రీ కళాశాల నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాము హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినీ విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, వివిధ స్థాయి లలో జరిగే ఎన్నికల్లో నిష్పక్షపాతంగా, నిజాయితీగా, ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, ఓటరు చైతన్యమే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని సూచించారు.అనంతరం కళాశాల కరస్పాండెంట్ సైదేశ్వర్ రావు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరూ ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలని ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకులోను కాకుండా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని తెలుపుతూ విద్యార్థినీ విద్యార్థులు అందరి చేత "ఓటరు ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజానికి నష్టం కల్గించే కేసుల పరిష్కారం అసమంజసం

**మిర్యాలగూడ, మార్చి 16:(నినాదం న్యూస్ ):** సమాజానికి నష్టం కలిగించే కేసుల పరిష్కారం అసమాంజసమని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడుతూ హత్యలు, మానభంగాలు తదితర ఘోర నేరాలలో రాజీ అనేది సమంజసం కాదని ఆయన అన్నారు. తీవ్రత లేని కేసులు పరిష్కరించుకుని సుఖశాంతులతో జీవించాలని కోరారు. ఆదాలత్ లో హాజరైన ప్రజలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ వారు మధ్యాహ్న భోజనం అందించారు. అదాలత్ లో డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, సీఐలు వీరబాబు, నాగార్జున, బార్ కార్యదర్శి వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొంక వెంకన్న, ఆదాలత్ సభ్యులు ఎల్ అంజయ్య, కుమార్ రెడ్డి, ప్రభాకర్, జ్యోతి, భవాని, మల్లేష్ లు పాల్గొన్నారు.



# కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ...మునగాలలో బిఆర్ఎస్ రాస్తారోకో



**మునగాలమార్చి 15 (నినాదం న్యూస్):** తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్ నీ... ఎదుర్కోలేక రాజకీయంగా దెబ్బతీయాలనే కుట్రలో భాగంగా ప్రధాని మోదీ కేంద్ర సంస్థలను తన ఆధీనంలోనే ఉంచుకొని రాజకీయ ప్రత్యార్థులపై దర్యాప్తు సంస్థలను అక్రమంగా ఉసిగొలిపి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసు పెట్టి, సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా ఈడీ సోదాల పేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు.శనివారం మునగాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ ర్యాలీ,రాస్తారోకో నిర్వహించారు.రాస్తారోకోను ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ మాట్లాడుతూ.... రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఎదురుకోలేక మోదీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు చేసి తెలంగాణను అన్యాయం చేయాలని సంకల్పంతో రాజకీయ చదరంగం లో భాగంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయటం అక్రమమని అన్నారు. ఈడి కవితను అరెస్టు చేయమని సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చి తీరా లోకసభ ఎన్నికలకు ముందు కేసిఆర్ ను బిఆర్ఎస్ ను రాజకీయంగా దెబ్బతీయాలని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి,మోడీ చీకటి ఒప్పందంలో భాగంగా అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షల కోసమేననీ, మోడీ ప్రభుత్వం కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేయడమేనని దుయ్యబట్టారు.ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు.రాజకీయ కుయుక్తులతో తెలంగాణ సాధకుడు కేసీఆర్ మనోధైర్యాన్ని ఎవరు కదిలించలేరని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను చూసిన ఉక్కుగుండె కేసీఆర్ ది అని అన్నారు.ఇటువంటి చర్యలకు బెదిరేదిలేదనీ, ఎమ్మెల్సీ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేసారు.ఈ వ్యవహారం పై చట్టసభల్లో న్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు.కవిత ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్, మునగాల సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారాయణ,పార్టీ మండల కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి,ఆకుపాముల, తాడ్వాయి సింగిల్ విండో చైర్మన్ లు రామిరెడ్డి,టీ సీతారాములు, కోల ఉపేందర్, లక్క నాయక్, ఉడుం కృష్ణ, ఎల్ పి రామయ్య, గన్నా నర్సింహారావు,యల్ నాగ బాబు,నాగిరెడ్డి,కుప్పిరెడ్డి నవీన్ రెడ్డి, నాగుల్ పాషా, ఎస్.కె సైదా, చెన్నారెడ్డి,ఎల్ రాజేష్,గట్టు గురుమూర్తి,వై రవి,వై శ్రీకాంత్,ఎల్ ఈదయ్య, లింగయ్య, బండారు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నేషనలిస్ట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా

# మహమ్మద్ అబ్దుల్ కలీం



**మహేశ్వరం, మార్చి 16 (నినాదం న్యూస్):** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ కలీం ఎన్నికయ్యారు. హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుల, ఉపాధ్యక్షులకు పూలు మాలలు వేసి శాలువాలతో సత్కరించారు. తర్వాత వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ... ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ యాదవ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ బాసరత్ ఉల్లా, మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ పాషా, మలావత్ విట్టల్ లకు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 123వ జయంతి





**మునగాల మార్చి 16 (నినాదం న్యూస్):** వాసవి క్లబ్ మునగాల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా శనివారం మునగాల మండల కేంద్రంలో రచ్చబండ దగ్గర, మరియు ఎంపిడీవో కార్యాలయంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ...ఆమరణ నిరాహారదీక్ష వారి త్యాగం మరువు లేనిదనీ.. తెలుగు వారి కోసం పోరాడిన మహాపురుషుడు,బాషా ప్రయుక్త రాష్ట్రాల పితా మహుడనీ.. పొట్టి శ్రీరాములుని కొనియాడాతూ ధన్యజీవి స్మృతికి నివాళులు అర్పిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురు మూర్తి,వాసవి క్లబ్ మండల అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, ఆర్యవైశ్య పెద్దలు పివిడి ప్రసాద్ ,చిల్లంచర్ల ప్రభాకర్, కుక్కడపు పిచ్చయ్య ,చిల్లంచర్ల శ్రీనివాస్ ,కందిబండ మంగేష్ , కందిబండ శ్రీనివాస్ ,చక్క కిషోర్ , బ్రాహ్మదేవర అఖిల్ , మద్ది సతీష్ , గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బోరు పక్కనే
## బోర్ వేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి.



**మునగాల,మార్చి15 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని సీతానగరంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న బోరింగ్ పక్కనే మరో వ్యక్తి బోర్ వేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామ ప్రజలు, అధికారులు ఎంత చెప్పినా వినకుండా తన ఇష్టానుసారంగా బోరు వేయడం సరికాదని గ్రామ ప్రజలు,యువకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేతకు ప్రహరీ గోడ పక్కన వేసిన బోర్ ను వెంటనే సీజ్ చేయాలని గ్రామ ప్రజలు యువకులు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.... గ్రామంలో నీటి ఎద్దడి ఉన్నప్పటికీ ప్రభుత్వ బోరు పక్కన బోరు వేయటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు? ఎటువంటి అనుమతి లేకుండా బోరు వేయడం సరికాదని అన్నారు. వెంటనే బోర్ వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని బోర్ ను సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి దుర్గయ్య, పడిశాల లచ్చయ్య, వెంకులు,ఉపేందర్,శ్రీకాంత్, నాగరాజు,గురవయ్య,సురేష్, స్వామి,సింహాద్రి,వినయ్, సందీప్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు అప్రజాస్వామికం

## తెలంగాణ ఉద్యమ కారులు ఎలుకొండ రామ్ కోటి ప్రజాపతి



**మహేశ్వరం, మార్చి 16 (నినాదం న్యూస్):** భారత దేశ ప్రజలకు బిజెపి ప్రభుత్వం మోదీ మీద పూర్తి గా నమ్మకం పోయిందని రాబోయే ఎన్నికల్లో బిజెపి ని గద్దె దించడం ఖాయమని తెలంగాణ ఉద్యమ కారులు, ఎల్ బీ నగర్ బిఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు, యువ నాయకుడు ఎలుకొండ రాంకోటి ప్రజాపతి అన్నారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ కు నిరసనగా పార్టీ అధిష్టానం మేరకు ఎల్ బీ నగర్ ఎమ్మెల్యే పిలుపు మేరకు శనివారం ఎల్ బీ నగర్ చౌరస్తాలో బీఆర్ ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కేంద్ర ప్రభుత్వం పై వ్యతిరేకంగా, కవితపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే కొట్టివేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎలుకొండ రాంకోటి విలేకరుతో మాట్లాడుతూ ... దేశంలో ఉన్నటువంటి పార్టీలను బిజెపి ప్రధానమంత్రి మోదీ ఈడి,ఐ టి,సిబిఐ,ద్వారా ప్రతి పార్టీ ముఖ్య నాయకులను బెదిరిస్తున్నారు. గతంలో మహారాష్ట్రలో జరిగింది గతంలో పశ్చిమబెంగాల జరిగింది జార?ండ్లో జరిగింది అదేవిధంగా నేడు తెలంగాణలో జరిగింది ఎలాంటి ఆధారం లేకుండా ఎమ్మెల్సీ కవితను ని అరెస్టు చేయడం దారుణమన్నారు.. ఇదే విధంగా కవితని విడుదల చేయకపోతే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు.టిఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త ఎం కాదని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఢిల్లీ జంతర్మంతర్ వరకు ఈ యొక్క ఉద్యమాలు మొదలైతాయని ఎ లాంటి ఆధారం లేకుండా కవిత అక్క గారిని అరెస్ట్ చేయడం దారుణం అని మాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని త్వరలోనే కవితక్క వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ నాయకునికి రవిశంకర్ పరామర్శ



**మల్యాల, మార్చి 17 (నినాదం న్యూస్)** అనారోగ్యంతో ఆసుపత్రి లో చేరిన మల్యాల మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఉత్తం గంగాధర్ ను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ శనివారం పరామర్శించారు. అనారోగ్యంతో కరీంనగర్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంగాధర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేఅతని ఆరోగ్యం గూర్చి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గంగాధర్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా రవిశంకర్ ఆకాంక్షించారు.

## కవిత అరెస్టు పై బిఆర్ఎస్ నిరసన



**మల్యాల,మార్చి 17 (నినాదం న్యూస్ )** ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమం అంటూ మల్యాల మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. శనివారం మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మల్యాల మండల శాఖ అధ్యక్షులు జనగం శ్రీనివాస్ నాయకులు మిట్టపల్లి సుదర్శన్,బద్దం తిరుపతి రెడ్డి, నల్లాల బుచ్చన్న, పోతురాజు శ్రీనివాస్, గడ్డం రాజేశ్వర్,వేణు రావు,జోగినిపల్లి శ్రీనివాస్ గౌడ్, గుడిసె రవి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర ప్రాజెక్టు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు.. అన్నప్రాసాల నిర్వహణ...



**చొప్పదండి మార్చి 16 (నినాదం న్యూస్):** గంగాధర ప్రాజెక్టు పరిధి లోని ఆర్నకొండ అంగన్వాడి సెంటర్లలో సిడిపిఓ కస్తూరి, ఏసిడిపిఓ సౌందర్య ఆధ్వర్యంలో గర్భవతులకు శ్రీమంతాలు ,పిల్లలకు అన్నప్రాసాలు నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ గర్భవతులుగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, తినవలసిన ఆహార పదార్థాల గురించి వివరించడం జరిగింది. అలాగే పిల్లలు ఎదుగుదలకు కావలసిన విటమిన్ ఉన్నటువంటి ఆహారములోని బాలామృతం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్నకొండ ఎంపీటీసీ సభ్యులు గొల్ల సునంద, అంగన్వాడీ టీచర్లు (లక్ష్మి ,సరోజ, మనీషా, అమృత, శైలజ) పిల్లలు వారి తల్లులు పాల్గొనడం జరిగింది.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి

### విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



**మల్లాపూర్, మార్చి 16 (నినాదం న్యూస్):** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలను ఎదగాలని పటేల్స్ యూత్ సభ్యులు విద్యార్థులను కోరారు. కొత్త ధాంరాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేరళ హై స్కూల్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు గర్వ పడేలా ఫలితాలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటేల్స్ యూత్ సభ్యులు కాచర్ల రాజేందర్, బట్టు రాజు, బట్టు విజయ్, సాయి నరేష్, జిల్లా పరిషత్, కేరళ హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అన్ని పార్లమెంట్ సెగ్మెంట్లో నేషనల్ క్రిస్టియన్ అభ్యర్థులు పోటీ చేస్తారు



**మహేశ్వరం, మార్చి 16 (నినాదం న్యూస్)** దేశ వ్యాప్తంగా క్రైస్తవుల పట్ల ప్రభుత్వాలు పార్టీలు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా దేశంలోని అన్ని పార్లమెంట్ సెగ్మెంట్ లలో నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ తరపున అభ్యర్థులు పోటీ చేస్తున్నారని జాతీయ అధ్యక్షుడు జాన్ మస్కు అన్నారు. శనివారం యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రానున్న పార్లమెంట్ ఎన్ని కలో ఒక్కొక నియోజకవర్గంలో 100 నామినేషన్లు దాఖలు చేయనున్న నేషనల్ క్రిస్టియన్ బోర్డు సభ్యు లు. క్రైస్తవుల చులకనగా చూస్తున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పే విధంగా ముందుకు వెళ్తామని తెలిపారు.మీకు ఉన్న పార్టీలు తప్పితే ప్రత్యామ్నాయం లేదు కదా అని వెటకరిస్తున్న అధికార, ప్రతిపక్షాలకు షాక్ ఇస్తామని తెలిపిన నేషనల్ క్రిస్టియన్ బోర్డు ప్రతినిధులుగెలుపు ముఖ్యం కాదు, కానీ మా ఓటు మాకే వేసుకుం టాం,ఇదీ మా ఆత్మగౌరవ సమస్య అంటున్న క్రైస్తవ నాయకులుఈ భారీ నామినేషన్లతో మా క్రైస్తవుల సత్తా చాటుతాము దేశంలోని అన్ని ఎంపీ నియోజకవర్గాల్లో ఈ స్థాయిలో నామినేషన్లు దాఖలు చేసి సత్తా చాటుతాం,మా ఓటుతో మీరు మేలు పొంది మమ్మల్ని పట్టించుకోవడం లేదు మాపై దాడి జరిగిన మాట్లాడే నాథుడు లేడు మా ఆస్తులు ఆక్రమాలకు గురి అవుతున్న పట్టించుకునే నాయకుడు లేడు మా పేరు పై క్రైస్తవ మైనారిటీ నిధులను మీరు వినియోగించుకొని క్రైస్తవులకు రూపాయి కూడా న్యాయం చేయడం లేదు నిధులను మాకు తెలియకుండానే వాడుకుంటున్నారు. ఇదేం న్యాయం అని ప్రశ్నిస్తే కక్ష్య సాధింపులకు దిగుతున్నారు. మేము చేస్తున్న సేవను అడ్డుకున్నారు మా ఎఫ్ సిఆర్ఏ ఆపేశారు. మత మార్పిడి పేరుతో మా సంఘాల పైన పాస్టర్ల పైన దాడి చేస్తున్నారు కొట్టడం చంపడం కాల్ చేయ బడడం జరుగుతుంది. మా ఆస్తులను ఆక్రమిం చుకుంటున్నారు. ఇంత జరుగుతున్న ఏ ప్రధాన పార్టీలుగానీ ప్రతిపక్షాలు గాని భారతదేశ వ్యాప్తంగా నోరు మెదపడం లేదు దీనికి కారణం చట్టసభల్లో మా క్రైస్తవులు లేకపోవడమే అందుకనే ఈ 2024 సంవత్సరంలో ప్రతి ఎంపీ నియోజక వర్గానికి వంద మంది పాస్టర్లతో నామినేషన్ వేయించి క్రైస్తవులు ఓట్లు పడకుంటే ప్రభుత్వాలు ఎలా పడిపోతాయో రుచి చూపిస్తాం ఇది నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ చేపట్టబోయే మహా ఉద్యమం దీనికి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని క్రైస్తవ సంఘాల మద్దతుతో ముందుకెళ్తాం దీనికోసం ప్రతి ఒక్కరు అడుగులు అడిగేసి ఆకలినైనా భరిస్తాం అవమా నాన్ని సహించం అన్న నినాదంతో మన ఓటును మనం వేసుకుందాం క్రైస్తవుల ఐక్యత చాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### జిహెచ్ఎంసి అధికారుల పేరుతోటి

# ఆన్లైన్లో డబ్బులు కట్టాలని మోసం చేస్తున్నారు

### సీపీఎం పార్టీ హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు కృష్ణ నాయక్



**మహేశ్వరం, మార్చి 16 (నినాదం న్యూస్):** సిపిఎం పార్టీ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి సౌత్ జోన్ కార్యాలయంలో వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏ. కృష్ణ నాయక్ మాట్లాడుతూ... గత కొన్ని రోజుల నుంచి డబుల్ బెడ్ రూమ్ లబ్ది పొందిన వారికి మంచినీళ్ల సౌకర్యం కరెంట్ సౌకర్యం కల్పిస్తామని చెప్పేసి ఆన్లైన్ ఫీజులు చెల్లించాలని డబుల్ బెడ్ రూమ్ దారులకు ఫోన్ కాల్ చేసి ఆన్లైన్ ద్వారా డబ్బులు వేలలో తీసుకుంటున్నా వారిపై చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకెళ్లాడం జరిగింది. అసలు లబ్ధిదారుల వివరాలు ఎలా మోసగాళ్లకు తెలిసింది అనే విషయం పై అధికారులు దృష్టి సాదించాలనిలో అన్నారు.ఇప్పటికే చాలామంది లబ్ధిదారులు భయాందోళనకు గురై ఆన్లైన్ ద్వారా వేల రూపాయలు అందించిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు దాచి పెట్టాల్సిన రికార్డును ఇలాంటి పెగ్ జిహెచ్ఎంసి మోసగాళ్ల దగ్గర లిస్టు ఎలా వెళ్ళిందో తెలియడం అధికారుల పూర్తి బాధ్యత వహించాలని అన్నారు ప్రజలకు మోసం పేదల వద్ద డబ్బులు లాక్కోవడం దుర్మార్గమన్నారు ఈ ఈ విషయానికి ప్రజల దృష్టికి వెంటనే తీసుకెళ్లాలని ప్రజలకు వెంటనే చేయాలని సిపిఎం పార్టీ సౌత్ వెంకన్న గారికి ఫోన్ ద్వారా తెలిజేయడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వర్మ రామ్ కుమార్ కిషన్ శ్రీను పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు



**మహేశ్వరం, మార్చి 16 (నినాదం న్యూస్)** అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో మంచి గుర్తింపు లభి స్తుందని రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల సంఘం కార్యదర్శి రావిచేడ్ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్ అన్నారు. శనివారం కడ్తాల్ మండల పరిధి లోని రావిచేడ్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక శాస్త్రం టీచర్ గా విధులు నిర్వహించిన విజయ లక్ష్మి పదవి విరమణ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీటీసీ పాల్గొని విజయ లక్ష్మి దంపతులను, పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. పని చేసిన వద్ద చేసిన సేవలు ఎల్లకాలం గుర్తుంటాయన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠలయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, విద్య కమిటీ చైర్మన్ రవి, ప్రధాన ప్రధాన ఉపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తైబజార్ వేలం రూ.1.65 కోట్లు




**మహేశ్వరం, మార్చి 16 (నినాదం న్యూస్):** తుక్కుగూడ మున్సిపాలిటీ ఆవరణలోకమిషనర్ వెంకట్రాములు ఆధ్వర్యంలో తైబజార్ వేలం నిర్వహించారు. వేలంకు మున్సిపల్ చైర్మన్‌తో కాంట్రాక్టర్ మధుమోహన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం వేలంకు డీడీలు చెల్లించిన 17 మంది పాటలో పాల్గొన్నారు. అందులో ముద్దుల చంద్రశేఖర్ రెడ్డి, పేల రాజు,మాల్గం మహేందర్ గౌడ్, కే ప్రవీణ్ మధ్య వేలం పోటాపోటీగా కొనసాగింది. చివరిగా మాల్గం మహేందర్, పేల రాజుల మధ్య పోటీ నెల కొంది. చివరికి రూ.కోటి 65లక్షల 25వేలకు తైబజార్ను దక్కించుకు న్నట్లు కమిషనర్ తెలిపారు. గతేడాది రూ.91 లక్షలు పలుకగా, ఈ ఏడాది భారీగా ధర పలికినట్లు అధికారులు తెలిపారు.

### నవ్యకు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు

## బ్రహ్మయ్య నివాళి

**పాత్రికేయులు ప్రసాదరావును పరామర్శిస్తున్న బ్రహ్మయ్య సీనియర్ పాత్రికేయులు ప్రసాదరావు కూతురు మృతి**



**పాలేరు మార్చి 16(నినాదం న్యూస్)** నేలకొండపల్లి సీనియర్ పాత్రికేయులు నేలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ కోశాధికారి నవభూమి పత్రిక రిపోర్టర్ బైరం ప్రసాదరావు కూతురు నవ్య(29) శనివారం మృతి చెందారు. ఆమె గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి మండలం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు అత్తలూరి హనుమంతరావు, గౌరవ సలహాదారుడు కొల్లి హరీష్ బాబు, అధ్యక్షుడు దేగల వెంకటేశ్వరరావు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నవ్య భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో నెలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎల్లుట్ల సైదులు, కమిటీసభ్యులు మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, మామిడి వెంకన్న, కోలేటి నారాయణ, కందికొండ శ్రీనివాస్, ఎన్ డి దానకర్ణ, కసరబోయిన వెంకటేశ్వర్లు, వివిధ పత్రిక, చానల్స్ రిపోర్టర్లు, బిఆర్ఎస్ నాయకులు నేలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, లింగం ఎలమంద, దాసరి ఉదయ్, మాల మహానాడు నాయకులు స్వామినాథం తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 16 (నినాదం న్యూస్):**
ఎమ్మెల్సి కవిత అరెస్టు అప్రజాస్వామికమని ఒక మహిళా అని కూడా చూడకుండా ఆమెను అక్రమంగా అరెస్టు చేసి ఢిల్లీకి తరలించడం అమానుషమని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.కవిత అరెస్టు ను నిరసిస్తు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,జాగృతి రాష్ట్ర నాయకులు,టిబిజికెఎస్ యువ నాయకులు సిద్ధంశెట్టి సాజన్ లు మాట్లాడుతు రానున్న పార్లమెంటు ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిఆర్ఎస్ పార్టీని దెబ్బ కొట్టడానికే ఈ కుట్రపూరితమైన చర్యలు చేపడుతున్నాయని అన్నారు.ఎన్ని కుట్రలు చేసినా ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతుందన్నారు.ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సిన కేంద్ర పరిశోధన సంస్థలైన సిబిఐ,ఈడి రాజకీయ పార్టీలకు కొమ్ముకాస్తున్నాయని,ఇంతకన్నా దారుణం మరొకటి లేదన్నారు.వెంటనే కవిత అక్రమ అరెస్ట్ ను నిలిపివేసి ఆమె ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి,కాంగ్రెస్ పార్టీలు ప్రజా క్షేత్రంలో టిఆర్ఎస్ పార్టీని ఎదుర్కోవాలని,అంతేగాని ఇలాంటి కుట్రపూరిత చర్యలను మానుకోవాలని హితవు పలికారు.బిఆర్ఎస్ పార్టీ ఒక ఉద్యమ పార్టీ అని,ఇలాంటి చర్యలను ఎదుర్కోవడానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని,తాము భయపడే ప్రసక్తే లేదన్నారు.ఆడబిడ్డ అని కూడా చూడకుండా ముందస్తు సమాచారం లేకుండా ఒక తీవ్రవాదిని,దేశద్రోహిని అరెస్టు చేసినట్లు ఒక ప్రజా ప్రతినిధిని అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని వారు అన్నారు.పవిత్ర భారతదేశంలో స్త్రీలకు ఇచ్చే గౌరవం ఇదేనా,ప్రజాస్వామ్య దేశమా లేక నియంత పాలన సామ్రాజ్యమా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని ప్రశ్నించారు.తమ నాయకురాలి అక్రమ అరెస్టును నిరసిస్తు గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేపడతామని,ప్రజా క్షేత్రంలో న్యాయపరంగా తేల్చుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ జడ్ పి టి సి బానయ్య,నాయకులు నూనెటి సత్యనారాయణ,హనీఫ్,సాజిద్,వాజీద్, ఖలీల్,కిరణ్,రాములు జయశ్రీ,నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో భోజన వసతి ప్రారంభం



**మంచిర్యాల ప్రతినిధి మార్చి16 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక గ్రంథాలయంలో తోడే వంశీకృష్ణారెడ్డి స్మారకార్థం ఆయన కుటుంబ సభ్యులు శనివారం ప్రభుత్వ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు శనివారం నుండి మధ్యాహ్నం భోజన వసతి సౌకర్యం కల్పించారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్యఅతిథిగా హాజరై అభ్యర్థులకు భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు అన్నిరకాల పుస్తకాలు అందించడంలో మాజీ కౌన్సిలర్ దివంగత తోడే వంశీకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు చేసిన సేవలు అభినందనీయమని అన్నారు.అభ్యర్థుల పుస్తక పటణానికై పుస్తకాలు అందజేయడమే కాకుండా ప్రతిరోజు మధ్యాహ్నం భోజన వసతి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని ఆయన అభినందనలు తెలిపారు.పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను సద్వినియోగపరుచుకొని ఉన్నత ఉద్యోగాలను సాధించాలని,అదేవిధంగా భోజన వసతిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎసిపి రవికుమార్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,టిపిసిసి జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,ఎంపిటిసి ముడిమడుగుల మహేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,నాయకులు మెరుగు రామకృష్ణ,పోచంపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## ఎమ్మెల్యే గడ్డం వినోద్



బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాల యంలో మున్సిపాలిటీకి కేటాయించిన 37లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో కొనుగోలు చేసిన జెసిబి ని ప్రారంభించి,అనంతరం పట్టణంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన 159ఇండ్ల పట్టాలను ఆయన అంద జేశారు.అనంతరం ఆయన మాట్లాడు తు తమ ప్రభుత్వం హాయంలో నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామా లు పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని అన్నారు.అదేవిధంగా బెల్లంపల్లి మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని,పట్టణంలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న ప్రజలం దరికీ ఇండ్ల పట్టాలు పూర్తిస్థాయిలో అందజేయడానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటు వారికి సేవలు అందిం చడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,ఆర్డిఓ హరికృష్ణ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్,తాహసిల్దార్ కెవై ప్రసాద్,మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి,ఆర్ఐలు ఆదిలక్ష్మి,విజయలక్ష్మి,కౌన్సిలర్ లు రామునాయక్,సురేష్,సంగీత,సరిత,రేణ ుక,కృష్ణ,షేక్ అస్మా,సీనియర్ నాయకులు సూరిబాబు,ముచ్చర్ల మల్లయ్య,గెల్లి జయరాం,నయీం,కంకటి శ్రీనివాస్,దావ రమేష్,నెలికంటి శ్రీధర్,బండి రాము,బానేష్ తదితరులు పాల్గొనగా,ఎసిపి రవికుమార్,సిఐ అఫ్జలొద్దీన్ లు బందోబస్తు పర్యవేక్షించారు.

# బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టులో రక్తదాన శిబిరం

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 16 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,బెల్లంపల్లి కోర్టు సిబ్బంది,బార్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి జె ముకేశ్,బార్ అసోసియేషన్ సభ్యులు సింగతి రాజేష్,చేను రవి తదితరులు రక్త దానం చేసి తమ మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి ముకేష్ మాట్లాడుతు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా రాజి పడదగిన కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు.రాజీమార్గమే రాజమార్గమని ఆయన అన్నారు.మనిషిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి కొత్త రక్తం ఏర్పడుతుందని రక్తదానం చేయడం వల్ల కొత్త కణాలు ఏర్పడి మనిషి ఆరోగ్యంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు.రక్తదానం వల్ల వచ్చిన రక్తాన్ని నిలువ చేస్తు అత్యవసర పరిస్థితులలో ఉన్న వ్యక్తులకు రక్తాన్ని ఇచ్చి వారి జీవితాలను నిలబెట్టవచ్చని ఆయన అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల ఎంసి సురభి శరత్ మాట్లాడుతు మంచిర్యాల జిల్లాలో సుమారు 8వందల మందికి పైగా తలసేమియా రోగులు ఉన్నారని వారికి ప్రతి నెల వెయ్యికి పైగా యూనిట్ లో రక్తం అవసరం ఉంటుందని తెలుసుకున్న జడ్జి శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు.

# కొరవడిన సమన్వయం -ఆందోళనలో రోగులు!




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 16 (నినాదం న్యూస్)**
కొమరం భీం ఆసిఫాబద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి రెండు శాఖల మధ్య సమన్వయం కొరవడంతో డయాలసిస్ రోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గతంలో ఈ ఆస్పత్రి వైద్య విధాన పరిషత్ అనుబంధంగా కొనసాగింది. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ ఏర్పడడంతో దానికి అనుబంధంగా ఈ ఆసుపత్రిని కొనసాగిస్తున్నారు. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిగా ఉన్నప్పుడు 130 పడకల ఆసుపత్రిగా ఉన్నది. ఇప్పుడు 330 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశారు. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిగా ఉన్నప్పుడు డి సి హెచ్ ఎస్ ఆధ్వర్యంలో జీతాలు అవసరమైన సిబ్బంది తదితర వైద్య విధాన పరిషత్ నుండి వచ్చేవి. వైద్య విధాన పరిషత్ లో గతంలోపొరుగు సేవల ద్వారా కొంతమంది సిబ్బందిని ఇందులో నియమించారు. ఈ మార్చితో వారి ఒప్పందం ముగియనున్నది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ బోర్డు ఆధ్వర్యంలోకి పోయిన తర్వాత గతంలో నియమించిన వారి సంగతి ఏంటని ఆందోళన చెందుతున్నారు. వారిని కొనసాగిస్తారా, లేదా అని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత వేసవికాలంలో ఇందులో ఉన్న డయాలసిస్ సెంటర్లో దాదాపు 40 మంది పేషెంట్లు డయాలసిస్ కొనసాగిస్తున్నారు. విద్యుత్ తరచుగా పోవడంతో జనరేటర్ అవసరం ఏర్పాటుతుంది. జనరేటర్ లో డీజిల్ కోసం గతంలో వైద్యన విధాన పరిషత్ ద్వారా నిధులు కేటాయించబడేవి. ప్రస్తుతం రెండు శాఖల మధ్య సమయం లేకపోవడంతో జనరేటర్లు డీజిల్ పోయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో డయాలసిస్ పేషెంట్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పేషంట్లే డీజిల్ కోసం నిధులు సమకూర్చి ఇవ్వాల్సిన దుస్థితి నెలకొన్నది. మెడికల్ కాలేజ్ కు అనుబంధంగా మారిన తర్వాత అటు వైద్య విధాన పరిషత్ , ఇటు మెడికల్ కాలేజ్ దీని పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ దుస్థితి పట్ల సిపిఎం శనివారం రోజున ఒక ప్రకటన చేసింది. వెంటనే జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రిని సక్రమంగా నడిచే విధంగా చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రావాలని కోరారు. శాఖ ల సమన్వయ లోపంతో, రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు, వెంటనే ఈ ప్రభుత్వాసుపత్రిని సక్రమంగా కొనసాగించెలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కుశన్న రాజన్న, సిపిఎం నాయకులు దుర్గం దినకర్ ముంజం ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పై అవగాహన సదస్సు నిర్వహించిన సిడిపిఓ స్వరూప రాణి



గోదావరిఖని మార్చి 16 (నినాదం న్యూస్) పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం ముర్మూరు గ్రామపంచాయతీలో సిడిపిఓ స్వరూప రాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పౌష్టికాహారం అవగాహన సదస్సు కు ముఖ్యఅతిథిగా పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్, ఏఎన్ఎం స్వరూప హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ స్వరూప రాణి మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం, ఆకుకూరలు, పండ్లు, పాలు ప్రతిరోజు సకాలంలో తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని అలాగే పిల్లలకు బాలామృతం కొంచెం కొంచెం గా సకాలంలో తినిపించాలని అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ఓటు హక్కుకు దరఖాస్తు కోసం ఓటు హక్కు వచ్చినవారు. ఓటర్ ఐడి లో పేరు తప్పు, ఒప్పులు ఏమైనా ఉంటే అలాగే హెటు హక్కు రానివారు ఫామ్ నెంబర్ 6, 7, 8 గల ఫామును నింపి సంబంధిత బిఎల్ఓ లకు గాని, సంబంధిత ప్రభుత్వ అధికారులకు గాని ఇవ్వాలని కార్యదర్శి శ్యాం కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పెండ్యాల విమల, సిడిపిఓ స్వరూప రాణి, పంచాయతీ కార్యదర్శి శ్యాం కుమార్, కారోబార్ పీతాంబరం, వివిధ అంగన్వాడి పాఠశాల టీచర్స్ కమ్మల గాయత్రి, భారతి, ఆశ వర్కర్లు జ్యోతి, ప్రవంతి, శిరీష, పుష్పలత, సిఏలు కమల, భాగ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు

## -మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



సుల్తానాబాద్, మార్చి 16 (నినాదం న్యూస్): వేసవి కాలంలో తాగునీటి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు స్పష్టం చేశా రు.ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని అశోక్ నగర్ లో ఉన్న త్రాగునీటి బావిని సంద ర్శించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లా డుతూ గట్టెపల్లి మానేరు పరివాహక ప్రాంతం నుండి నిత్యం నీటి సరఫరా జరుగుతుందని రానున్న వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు ప్రజలకు తలెత్తకుండా త్రాగు నీరును అందించే దుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. సి బ్బంది మంచినీటి క్లోరినేషన్ రోజు చేయాలనీ ఆదేశించారు ఎక్కడ లీకేజీలు ఉన్న సత్వర మే స్పందించి వాటిని పరిష్కరిస్తున్నామని వేసవి కాలంలో ఎవరు ఇబ్బందులు పడవద్దనే సంక ల్పంతోనే నిత్యం పర్యవేక్షిస్తూ ఎప్పటి కప్పుడు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో స్థానిక మున్సి పల్ సిబ్బంది పలువు రు పాల్గొన్నారు.

# దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బిజెపి

## -రాజకీయ కక్షతోనే కవిత అరెస్ట్
## -బిఆర్ఎస్ కి పోరాటాలు కొత్త కాదు
## -మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి, మార్చి 16 ( నినాదం న్యూస్ ): కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార బిజెపి పార్టీ దుర్వినియోగం చేస్తూ రాజకీయంగా లబ్ధి పొందేందుకు వాటిని వాడుకుంటుందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం రాత్రి కావాలనే సెలవు దినాలు వస్తుండడంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడి అధికారులు అప్రజాస్వామికంగా అరెస్టు చేశారని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. రహదారిపై రాస్తారోకో చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే కవితను అరెస్టు చేశారని బిజెపి ఎన్ని కుయుక్తులు పన్నిన ఈ రాష్ట్రంలో బిజెపికి స్థానం లేదని విమర్శించారు. నిజమేంటో త్వరలోనే న్యాయస్థానాలు తేలుస్తాయని అన్నారు. బి ఆర్ ఎస్ కి పోరాటాలు కొత్త కాదని కేంద్ర దర్యాప్తు సంస్థలు బిజెపి జేబు సంస్థల పనిచేయడం తగదు అన్నారు. అక్రమ కేసులపై పోరాడుతామని రాజకీయ కక్షలపై పోరాటాలతో సమాధానం చెప్తామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజు, నాయకులు బండారి శ్రీనివాస్, మార్కు లక్ష్మణ్, నూనెటి సంపత్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గని కార్మికుడు మృతి



మంచిర్యాల ప్రతినిధి మార్చి 16 (నినాదం న్యూస్): మందమర్రి ఏరియా వర్క్ షాప్ లో శనివారం జరిగిన ప్రమాదంలో కెకె2 గని కార్మికుడు జనరల్ మజ్దూర్ కర్రె రాజు మృతి చెందాడు.డబుల్ స్టాప్ రేకులు కోసం ఏరియా స్టోర్ కి వెళ్లి వాటిని ఎస్కార్ట్ వాహనంతో లోడు చేసే క్రమంలో దానికి ఉన్న రోప్,బెల్టు లు తెగి పోవడంతో కార్మికుడి మీద పడి చనిపోయాడని తోటి కార్మికులు తెలిపారు.కాగా మృతుడు పోలీసు ఉద్యోగం వచ్చినప్పటికీ ఆ ఉద్యోగాన్ని వదులుకొని మరి సింగరేణి సంస్థలో చేరాడని బంధువులు విలపిస్తు తెలిపారు.మందమర్రి ఏరియా వర్క్ షాప్ లో సేఫ్టీ నిబంధనలు పాటించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని పలు కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు.కార్మికుడి కుటుంబానికి పూర్తిస్థాయిలో 1కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేసాయి.

# నేడు పట్టణంలో విద్యుత్ అంతరాయం

మంచిర్యాల ప్రతినిధి మార్చి 16 (నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో నేడు ఉదయం10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 33/11కెవి బెల్లంపల్లి సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు ఉండడం వలన విద్యుత్ సరఫరాలో కొన్ని గంటల పాటు అంతరాయం ఏర్పడుతుందని బెల్లంపల్లి ఎఈ బొంకూరి శ్రీనివాస్ తెలిపారు.బెల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియాలోని రోడ్ నంబరు 2,3,4,కన్నాల బస్తి,పోస్టాఫీసు బస్తి,గ్రౌండ్ బస్తి,పెద్దనపల్లి,కాల్ టెక్స్,గాంధీనగర్,గంగారాంనగర్,టేకుల బస్తి ఏరియాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.ఈ విద్యుత్ అంతరాయానికి పట్టణ విద్యుత్ వినియోగదారులందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ముకాస పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా ఇనుముల సతీష్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి 16( నినాదం న్యూస్ ): పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా కన్వీనర్ గా ఇనుముల సతీష్ మున్నూరు ను నియమించినట్లు మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శ మణికొండ వెంకటేశ్వర రావు తెలిపారు. ఈమేరకు శు క్రవారం రాత్రి హైదరాబాద్ లోని కాచిగూడ లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యాలయంలో కార్యక్రమంలో ఇనుముల సతీష్ కు నియామకపు లేఖను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా మంథని ప్రాంతంలో మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఇనుముల సతీష్ సేవలను గుర్తించి మున్నూరును పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం కన్వీనర్ గా నియమించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మున్నూరు కాపు సంఘాల ఏర్పాటుతో పాటు,13 మండలాల్లో నూతన కమిటీలు ఏర్పాటు, ఐక్యతకు కృషి చేయాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మున్నూరు కాపు కార్పొరే షన్ ఫలాలను గ్రామీణ స్థాయిలో మున్నూరు కాపు రైతు సోదరులకు అందే విధంగా శ్రమించాలని వారు కోరారు. పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా కన్వీనర్ గా నియమించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అదుపుతప్పి బోల్తా పడిన లారీ

సుల్తానాబాద్, మార్చి 16 (నినాదం న్యూస్): సుల్తానాబాద్ పట్టణంలో చెత్త లోడుతో వెళ్తున్న లారీ డివైడర్ ను ఢీకొనడంతో లారీ బోల్తాపడి డ్రైవర్ మృతి చెందగా క్లీనర్ కు తీవ్ర గాయాల య్యాయి. ఈ మేరకు పోలీసుల కథనం ప్రకారం హైదరాబాద్ షామీర్ పేట్ నుండి చంద్రపూర్ ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కి సిమెంట్ తయారీకి సంబంధించిన ము డి పదార్థాలు తరలిస్తున్న లారీ + 0 8 9261 సుల్తానాబాద్ సమీ పంలోని స్థానిక నెహ్రూ విగ్రహం సమీపాన మూ ల మలుపు వద్ద లారీ డ్రై వర్ నిద్ర మత్తులో ఉం డగా అదుపుతప్పి డివైడర్ ను ఢీకొంటూ మధ్య లో ఉన్న సెంటర్ లైటింగ్ తో పాటు డివైడర్ల లో పెరిగిన మొక్క లను కూల్చి వేస్తూ లారీ ఒకేసారి బోల్తా పడిపోయింది ఉదయం పెద్ద శబ్దంతో లా రీ బోల్తాపడగా చుట్టుపక్కల ఉన్నవారు బెంబే లెత్తి రోడ్డుపైకి పరుగెత్తారు స్థానిక మార్కెట్లో ఉ న్న ప్రజలతోపాటు పారిశుద్ధ్య పనులను పర్యవే క్షిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రా జమల్లు హుటాహుటిన సంఘటన స్థలానికి చే రుకొని లారీలో ఇరుక్కు పోయిన మహారాష్ట్ర గోరే జిల్లా కు చెందిన డ్రైవర్ రాజన్ ను బ్లూ కో ల్ట్ రమేష్ యాదవ్,మహేం దర్ లు ప్రజల సహ కారంతో సహాయక చర్యలు చేపట్టి కట్టర్‌తో కట్ చేసి డ్రైవర్ ను బయటకు లాగారు,డ్రైవర్ కా లు,చేయి పూర్తిగా విరిగిపోవడంతో స్థానిక ప్రభు త్వాసుపత్రి కి తరలించి చికిత్స అనంతరం డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ డ్రై వర్ రాజన్ (40) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.గాయాలపాలైన క్లీనర్ జావిద్ మున్నా ల (27) సిరిపూర్ గుడిమ మహారాష్ట్ర కు చెంది నవారుగా పోలీసులు తెలిపారు.





## కల్వల మోడల్ స్కూల్లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**కేసముద్రం మార్చి 16 (నినాదం న్యూస్):** మండలంలోని కల్వల మోడల్ స్కూల్లో శనివారం నాడు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కిచెన్ మరియు డైనింగ్ హాల్ కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్య పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. కిచెను మరియు డైనింగ్ హాలుకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది దానితోపాటు తన సొంత నిధులతో తాగునీటి సదుపాయం కొరకు ఐదు లక్షలు అందజేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరానికి గాను కల్వల మోడల్ స్కూల్ జిల్లాలోని నెంబర్ వన్ మోడల్ స్కూల్ గా ఉండాలని పూర్తి స్థాయిలో విద్యార్థుల సంఖ్య ఉండాలని ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి, ఆంధ్ర కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, కేసముద్రం మాజీ టౌన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ కల్వల గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీను ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా జిపి సిబ్బందికి దుస్తుల పంపిణీ



**కేసముద్రం, మార్చి 16 (నినాదం న్యూస్):** మండల ప్రజలకు అందరివాడుగా, ఆప్తుడుగా మృదుస్వభావం కలిగిన కాంగ్రెస్ మండల కార్యవర్గ సభ్యులు కనుకుల రాంబాబు – సుభద్ర వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం కుటుంబ సమేతంగా కేసముద్రం(వి) గ్రామ పంచాయతీ సిబ్బంది వల్లందాసు అనిల్, వల్లందాసు అశోక్, పందుల సన్నీ, కొమ్ము సంజీవ, మరిపెల్లి రోమన్, ఎన్నమాల జ్యోతి, సునీత, జమాండ్ల జయంత, కొమ్ము లింగమ్మ, గండమల్ల అలివేలు లకు దుస్తులు పంపిణీ చేశారు.అనంతరం జి పి సిబ్బంది కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల సురేష్,ఎన్నమాల మహేందర్, రడం రామచంద్రు, తొనుపునూరి జగదీష్, కీర్తి రజిని, వెన్ను బిక్షపతి, వేల్పుల సునీల్, మేకల వెంకన్న, ఎస్కే పాషా,రాంబాబు కొడుకు లోకేష్, కూతురు వర్షిత తదితరులు పాల్గొన్నారు.

## అంగుళం సుద్ద ముక్కపై పొట్టి శ్రీరాముల ప్రతిమ...

**కోదాడ,మార్చి 16 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు వెగ్గలం నరేష్ చారి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శనివారం అంగుళం సుద్ద ముక్కపై పొట్టి శ్రీరాములు ప్రతిమను ఆవిష్కరించి తన దేశభక్తిని చాటుకున్నాడు. నరేష్ చారి గతంలో సూక్ష్మ వస్తువులపై అనేక అద్భుతాలు ఆవిష్కరించి పలువురి మన్నలను పొందాడు.



# కల్వల మోడల్ స్కూల్ అభివృద్ధికి 10 లక్షలు మంజూరు

### ● ఎమ్మెల్యే మురళినాయక్



**కేసముద్రం, మార్చ్ 17, ((నినాదం న్యూస్):** మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కేసముద్రం మండలం తాళ్లపూస పెల్లి లోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమంలో పాల్గొని తర్వాత టి.ఎస్ మోడల్ స్కూల్ నందు కిచెన్ గది మరియు డైనింగ్ హాల్ నిర్మాణానికి తన సొంత నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి దాని నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో నీటి ఎద్దడి సమస్య పరిష్కరించుటకై నూతన మోటారు ఏర్పాటుకు 5 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. పాఠశాల లో ఎలాంటి అవసరాలు ఉన్నా అభివృద్ధి పనులు చేయుటకు నిధులను సమకూర్చుతాము. కానీ విద్యార్థులను ఉపాధ్యాయులు బోధన విషయంలో క్రమశిక్షణగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది. తర్వాత అమీనాపురం గ్రామంలోని మండల అంబేద్కర్ భవన నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరు చేసినారు. దాని భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అంబేద్కర్ భవనం పూర్తి అయ్యేంతవరకు కావలసిన నిధులను సమకూర్చి భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు వైభవ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కు అంబేద్కర్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంల లో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు గంటా సంజీవరెడ్డి, పీసీసీ సభ్యులు దస్రు నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బండారు దయాకర్, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, యువ నాయకులు తరాల వీరేష్ యాదవ్, అంబేద్కర్ మండల గౌరవ అధ్యక్షులు పోలేపాక నాగరాజు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుటి సామేలు, జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు తప్పెట్ల వీరన్న, అంబేద్కర్ మండల అధ్యక్షులు వల్లందాస్ రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, మండల ప్రధాన కార్యదర్శి నాగెల్లి శ్రీనివాస్, అధికార ప్రతినిధి సోమారపు శ్రీరాములు,ఎక్స్ సర్పంచ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు అశోక్ స్టాలిన్, గుజ్జునూరి బాబురావు, సోమారపు మదార్, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక . శంకర్, జయరాజ్, అన్నిపాక వెంకన్న, సాయిబాబా, మిట్ట గడుపుల బిక్షపతి, నిత్య గడుపుల యాకూబ్, బిర్రు యుగేందర్, జల్లంపల్లి శ్రీనివాస్, గండి శ్రీనివాస్, దండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల మండలంలో కట్కూరి సుడిగాలి పర్యటన...

### ● పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన కట్కూరి...



**పరకాల మార్చి 16 (నినాదం న్యూస్) :** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం 9 గ్రామాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని తొమ్మిది గ్రామాలలో 24 లక్షల 50 వేల నిధులతో గ్రామాలలో ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా ఉండేలా శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిధులు మంజూరు చేయడం జరిగింది. వారి ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆయా గ్రామాలలో టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. మండలంలోని నాగారం గ్రామంలో 2,50,000.పైడిపల్లి గ్రామంలో 2 లక్షలు. లక్ష్మీపురం గ్రామంలో నాలుగు లక్షల 90.000.వేల్లంపల్లి గ్రామంలో ఆరు లక్షల 50 వేలు. వెంకటపురం గ్రామంలో ఒక లక్ష. హై బోత్ పల్లి గ్రామంలో 60.000.కామారెడ్డి పల్లి. గ్రామంలో 4 లక్షలు అలియాబాద్ గ్రామంలో ఒక లక్ష మలకపేట గ్రామంలో 2 లక్షలు. తో చేపట్టవలసిన పనులను కట్కూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా కట్కూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ ప్రభుత్వమని గ్రామాలలో ప్రజలకు వేసవిలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా మంచినీటి సౌకర్యం కొరకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందని వారి ఆదేశానుసారం తొమ్మిది గ్రామాలలో మంచినీటి ఎద్దడి కోసం పలు అభివృద్ధి పండ్లను ప్రారంభించడానికి ప్రారంభోత్సవం చేయడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా పాలన ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు పలు గ్రామాల మాజీ గ్రామ సర్పంచులు గ్రామ మాజీ పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి వేం పురుషోత్తం రెడ్డి జయంతి సందర్భంగా పిల్లలకు సైకిల్ పంపిణీ

**కేసముద్రం మార్చి 16 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం మాజీ జడ్పీటీసీ అర్పణపల్లి ముద్దు బిడ్డ వేం పురుషోత్త రెడ్డి సార్ జయంతి సందర్భంగా.... అర్పణపల్లి గ్రామ బాలికలు 8,9,10 వ తరగతి విద్యార్థులు ఉప్పరపల్లి జడ్పీ



హైస్కూల్ లో రోజు నడుచుకుంటూ స్కూల్ కు వెళుతున్నారు... ఈ విషయాన్నీ అర్పణపల్లి గ్రామ యూవకుడు వేంపు పురుషోత్తం రెడ్డి శిష్యుడు గంధం భరత్, వేం పురుషోత్తం రెడ్డి కుమారులైన వేం చేతన్, చరణ్ ల దృష్టికి తీసుకెళ్లారు వెంటనే వారు సానుకూలంగా స్పందించి వారి నాన్నగారైన సర్గీయలు వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం గా ఉప్పరపల్లి జడ్పీ హైస్కూల్ లో 8,9,10 వ తరగతులకు సంబందించిన 11మంది బాలికలకు సైకిళ్ళు, బాక్స్, పరీక్ష ఫ్యాడ్ లు, పెన్నులు, మరియు అర్పణపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 5,6,7 తరగుతల విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్ లు, పెన్నులు, బాక్స్ లు వేం పురుషోత్తం రెడ్డి సతీమణి వేం ఉమా, వారి కుమారులైన వేం చేతన్, చరణ్, వారి మనవళ్ల చేతుల మీదుగా సైకిళ్ళు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో అర్పణపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధితునికి పరామర్శ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 16 నినాదం న్యూస్ :** మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కొంతమంది అనారోగ్యంతో భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించేలా చూడాలని డాక్టర్లతో మాట్లాడిన ప్రొఫెసర్ జయశంకర్ పౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వీరితోపాటు ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబారతి పోషన్న యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

